నవాబ్‌పేటలో సబ్‌స్టేషన్ల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఎమ్మెల్యేలు, కలెక్టర్

పాలమూరును సస్యశామలం చేస్తాం..

- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

మూసాపేట, జూన్ 6 : పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును పూర్తి చేసి జిల్లాను సస్యశామలం చేస్తామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. మూసాపేట మండల కేంద్రంలోని శుక్రవారం రూ.72కోట్లతో ఒక 132/33కేవీ, మరో12 33/11 విద్యుత్ సబ్‌స్టేషన్లకు ఆయన బటన్ నొక్కి విద్యుత్ సబ్‌స్టేషన్లకు శంకుస్థాపన చేశారు. అనంతరం మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యేలు మధుసూదన్ రెడ్డి, మేఘారెడ్డి, అనిరుధ్‌రెడ్డి, మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్‌తోపాటు కలిసి ఆయన లబ్ధిదారులకు విద్యుత్ నియంత్రికలను అందజేశారు. అదేవిధంగా కల్యాణలక్ష్మి, షాదీముబారక్, సీఎంసహాయనిధి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెనకబడిన పాలమూరు జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామన్నారు. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి స్థాయిలో నిర్మాణం చేసేందుకు అవసరమైన నిధులను విడుదల చేస్తామని పేర్కొన్నారు. గత ప్రభుత్వం అమలు చేసిన పథకాలను ప్రజా ప్రభుత్వం కొనసాగిస్తుందని చెప్పారు. దేవరకద్ర నియోజకవర్గంలోనే 45,155 మందికి గృహజ్యోతి పథకం ద్వారా ఉచిత విద్యుత్ అందజేస్తున్నట్లు తెలిపారు. దేవరదక్రలో 100, జానంపేటలో 30 పడకల దవాఖాన ఏర్పాటుకు త్వరలో పనులు ప్రారంభిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీఎంఆర్ మాట్లాడుతూ స్థానిక ప్రజాప్రతినిధులు చేసిన పనులకు పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలని కోరారు.

నవాబ్‌పేటలో..

నవాబ్‌పేట, జూన్ 6 : భవిష్యత్‌లో రాష్ట్రం లో కరెంట్ సమస్యలు రాకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. మండలంలోని రుద్రారం, కొండాపూర్, చౌడూర్, నవాబ్‌పేటలో రూ.42కోట్ల వ్యయంతో నిర్మించతలపెట్టిన సబ్‌స్టేషన్ల నిర్మాణానికి ఆయన జిల్లా ఎమ్మెల్యేలతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన బహిరంగసభలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో 90లక్ష ల మందికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామని వివరించారు. 2వేల మెగావాట్ల విద్యుత్ వినియోగం పెరిగినప్పటికీ రెప్పపాటులో కూడా కరెంట్ సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి మాట్లాడుతూ నవాబ్‌పేటలో 30 పడకల దవాఖాన ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం రైతులకు సబ్సిడీ విత్తనాలు, టాన్స్‌ఫార్మర్లు, మహిళలకు రుణాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కలెక్టర్ విజయేందిరబోయి, ట్రాన్స్‌కో సీఎండీ కృష్ణ భాస్కర్, టీజీఎస్‌పీసీడీఎల్ సీఎండీ ముషారఫ్ ఫారూఖీ, అదనపు కలెక్టర్లు శివేంద్రప్రతాప్, మోహన్‌రావు, డీఐజీ చౌహాన్, ఎస్పీ జానకి, డీఎస్పీ వెంకటేశ్వర్లు, ఎమ్మెల్యేలు వాకిటి శ్రీహరి, పర్ణికారెడ్డి, మధుసూదన్‌రెడ్డి, మేఘారెడ్డి, కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, తాసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో జయరాంనాయక్, మార్కెట్ కమిటీ చైర్మన్ హరలింగం, వైస్‌చైర్మన్ తుల్సీరాంనాయక్, నాయకులు శెట్టిశేఖర్, నాగారెడ్డి, శ్రీహరి, కృష్ణయ్య, బాలనర్సింహులు , రాంచంద్రయ్య, జహీర్‌అక్తర్, భూపాల్ రెడ్డి, వాసుయాదవ్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య

- బడీడు పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పించాలి
- ఎంఈవోల, ఉపాధ్యాయుల పిలుపు
- ఆయా గ్రామాల్లో 'ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట'

ధన్వాడ బడిబాట కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంఈవో గాయత్రి

మరికల్/ధన్వాడ/మహ్మదాబాద్/కృష్ణ/దేవరకద్ర/గండీడ్/హన్వాడ, జూన్ 6 : ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యానుందిస్తున్నట్లు మరికల్ ఎంఈవో మనోరంజనీ అన్నారు. శుక్రవారం మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పదో తరగతిలో ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా విద్యార్థులు 500పైగా మర్కులు సాధించారని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదేవిధంగా ప్రైవేట్ పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు మెరుగైన బోధన చేస్తున్నారని ధన్వాడ ఎంఈవో గాయత్రి తెలిపారు. శుక్రవారం ధన్వాడ మండల కేంద్రంలో నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో ఆ మె మాట్లాడారు. విద్యార్థులకు అనుభవాజ్ఞులైన ఉపాధ్యాయులచే విద్యార్థులకు విద్యా బోధన చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల తల్లీదండ్రులు అలోచించి ప్రభు త్వ పాఠశాలల్లోనే చిన్నారులను చేర్పించాలని కోరారు. అలాగే బడీడు పిల్లలందరిని బడిలో చేర్పించాలని మహ్మదాబాద్ మండల విద్యాధికారి రాజునాయక్ అన్నారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మహ్మదాబాద్ మండల కేంద్రంలో బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించి గ్రామ సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అన్ని రకాల వసతులతో కూడిన ఉచిత భోజ నం, ఉచిత పాఠ్యపుస్తాకాలు, దుస్తులు మెరుగైన విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులతో కలిసి ఎంఈవో రాజునాయక్ ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట ప్రతిజ్ఞ చేయించారు. కృష్ణ మండలంలోని కున్సీ ప్రభుత్వ ప్రాథమిక, జిల్లా ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు శుక్రవారం సంయుక్తంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తాసీల్దార్ శ్రీనివాస్ హాజరై మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలని, అలాగే ప్రభుత్వం అందించే ఉచిత సేవలను విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించి చిన్నారులను ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విధంగా ప్రోత్సహించాలని పేర్కొన్నారు. ప్ర భుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు మెరుగైన విద్య లభిస్తుందని దేవరకద్ర మం డలంలోని గో పన్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్ర ధానోపాధ్యాయుడు అబ్దుల్ హ క్క అన్నారు. శుక్రవారం మండల కేంద్రంతోపాటు మండలంలోని అన్ని గ్రామం లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశా ల, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. గండీడ్ మం డల వ్యాప్తంగా అ న్ని గ్రామాల్లో ఆ యా ప్రభుత్వ పా ఠశాల ఉపాధ్యాయులు శుక్రవారం బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రుల ఇంటికి వెళ్లి ప్రభుత్వ పాఠశాలలో ఉన్న వ సతులు, బోధన పరమైన అం శాలపై వివరించారు. ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులను చే ర్పించాలని కోరారు. హన్వాడ మండలంలో ఆయా గ్రామా ల్లో నిర్వహిస్తున్న బడిబాట కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు భాగస్వాములుకావాలని ప్రాజెక్టు డైరెక్టర్ రాధిక అన్నారు. హన్వాడలో అంగన్‌వాడీ కేంద్రాలతోపా టు ప్రభుత్వ పాఠశాలల్లో బడిబాట కార్యక్రమం చేపట్టారు. ఐదు నిండిన పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో టీచర్లు చేర్పించాలన్నారు. కార్యక్రమంలో బాలికల ఉన్నత పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు నీలకంఠం, ఉపాధ్యాయులు రవీందర్‌రెడ్డి, పం చాయతీ కార్యదర్శి రాఘవేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ రాజేశ్వర్, ప్రధానోపాధ్యాయులు సంతోషి, శివరాజ్, అమర్‌నాత్, పంచాయితీ కార్యదర్శి స్వామినాత్, మాజీ ఎంపీటీసీ రాంచందర్, మాజీ సర్పంచ్ సోమశేకర్‌గౌడ్, సీడీపీ వో జారీనీబేగం ఉన్నారు.

మహ్మదాబాద్ : ప్రతిజ్ఞ చేస్తున్న ఉపాధ్యాయులు ప్రజాప్రతినిధులు

హన్వాడలో బడిబాట కార్యక్రమం చేపట్టిన అంగన్‌వాడీ టీచర్లు

బక్రీద్ పండుగకు ఏర్పాట్లు పూర్తి

దేవరకద్ర, జూన్ 6 : బక్రీద్ పండుగను పురస్కరించుకొని మండల కేంద్రంతో పాటు మండలంలోని గోపన్‌పల్లి, కోయిల్‌సాగర్, చౌదర్‌పల్లి, బస్వాపూర్ తదితర గ్రామాల్లో ఉన్న ఈద్గాల వద్ద శనివారం ఈదుల్ జూహకు నమాజ్ చదివేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మసీద్ కమిటీ అధ్యక్షుడు సయ్యద్ అంజాద్ అలీ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బక్రీద్‌పండుగా సందర్భంగా ఆదివారం ఈద్గాలో ఉదయం 8:30 గంటలకు ప్రత్యేక ఈదుల్ జూహకు నమాజ్ జరుగుతుందని పేర్కొన్నారు. కావున పరిసర గ్రామల ముస్లింలు ఈద్గాకు చేరుకోవాలన్నారు.

భూ సమస్యలు పరిష్కారమవుతాయి

- మహబూబ్‌నగర్ కలెక్టర్ విజయేందిర బోయి

మాట్లాడుతున్న కలెక్టర్ విజయేందిర బోయి

భూత్పూర్, జూన్ 6 : భూభారతిలో భూములకు సంబంధించిన సమస్యలు ఉంటే వెంటనే పరిష్కారమవుతాయని మహబూబ్‌నగర్ కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. శుక్రవారం మండలంలోని పోతులమడుగు గ్రామంలో కొనసాగుతున్న భూ భారతి కార్యక్రమాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కొంతమందితో తమ భూ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఇక్కడే పరిష్కారమయ్యే సమస్యలు ఏమైనా ఉంటే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. పరిష్కారం కాని సమస్యలు తర్వాత చేయాలని సూచించారు. వెల్కిచర్లలో 52, పోతులమడుగులో 43 దరఖాస్తులు వచ్చినట్లు తాసీల్దార్ కిషన్ తెలిపారు. అదేవిధంగా పోతులమడుగులో నిర్వహించిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో ఆమె హాజరయ్యారు. కార్యక్రమంలో డీప్యూటీ తాసీల్దార్ గీత, ఆర్ఐలు వెంకటేశ్, బాలసుబ్రమణ్యం, రవి తదితరులు పాల్గొన్నారు.

అప్పులు చేశాడు.. తప్పించుకు తిరుగుతున్నాడు

- అప్పుగా ఇచ్చిన రూ.కోటికి పైగా డబ్బులు ఇప్పించండి
- ఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదు చేసిన డోకూరు గ్రామస్తులు

ఎస్పీ కార్యాలయం సమీపంలో డోకూరు గ్రామస్తులు

మహబూబ్‌నగర్, జూన్ 6 : మామిడి తోటల వ్యాపారం చేసే వ్యక్తి మా వద్ద అప్పులు చేసి.. తప్పించుకు తిరుగుతున్నాడు.. మేం అప్పుగా ఇచ్చిన సుమారు రూ.కోటికి పైగా డబ్బులు తిరిగి ఇప్పించాలంటూ దేవరకద్ర మండలం డోకూరు గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీలు, రైతులు కోరుతూ శుక్రవారం మహబూబ్‌నగర్ ఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ గ్రామానికి చెందిన ఓ వ్యక్తి మామిడితోటల వ్యాపారం చేస్తుంటారని అతను గ్రామంలోని వ్యవసాయ, దినసరి కూలీలు, రైతులు ఇలా మొత్తం 40మంది వద్ద ఒకరికి తెలియకుండా మరొకరి వద్ద ఒక్కొక్కరి నుంచి రూ.10వేల నుంచి రూ.లక్షల్లో అప్పులు తీసుకున్నాడని తెలిపారు. ఈ మొత్తం సుమారు రూ.కోటికి పైగా ఉంటుందని వారుపేర్కొన్నారు. ఈ సీజన్‌లో తమ వద్ద తీసుకున్న అప్పులన్నింటినీ తీర్చుతానని తెలిపాడని కానీ తప్పించుకు తిరుగుతున్నాడన్నారు. అతనిపై ఎప్పుడూ మేము ఎలాంటి ఒత్తిడి చేయకుండానే.. తాము వేధింపులకు పాల్పడుతున్నట్లు, ఇబ్బందులు పెడుతున్నట్లు, గ్రామంలోకి రానివ్వడం లేదంటూ అడ్వకేట్ ద్వారా నోటీసులు పంపించాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. అతను మా నుంచి అప్పు రూపేణ తీసుకున్న డబ్బులు అన్నింటిని తిరిగి చెల్లించే విధంగా సహకరించగలరని కోరారు. ఎస్పీ అందుబాటులో లేకపోవడంతో కార్యాలయంలోని రిసెప్షన్ కౌంటర్‌లో ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో వెంకట్‌రావు, లక్ష్మమ్మ, తిరుపతమ్మ, నర్సింహులు, సుదర్శన్‌రెడ్డి, రామచంద్రమ్మ, లింగారెడ్డి, మాసమ్మ, వెంకటన్న, యాదమ్మ, లక్ష్మి, తిరుపతమ్మ, వెంకటేశ్వర్‌రెడ్డి, లావణ్య, పద్మ, రవి, మన్యంకొండ, జగదీశ్వర్‌రెడ్డి, గోవిందు, రాజారెడ్డి ఉన్నారు.

కోయిల్ సాగర్‌కు కృష్ణమ్మ పరవళ్లు

- తీలేరు పంప్‌హౌస్ నుంచి నీటిని విడుదల

పంప్ హౌస్ వద్ద పూజలు చేస్తున్న ఎమ్మెల్యే పర్ణికారెడ్డి

మరికల్, జూన్ 6 : జూరాల బ్యాక్ వాటర్ నుంచి శుక్రవారం పేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణికా రెడ్డి మరికల్ మండలం తీలేరులోని పంప్‌హౌస్ నుంచి కోయిల్‌సాగర్‌కు నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిత్యం 315 క్యూసెకుల నీటిని కోయిల్‌సాగర్‌కు పంపింగ్ చేస్తున్నట్లు తెలిపారు. రైతులకు సకాలంలో పంటలకు నీటిని అందిస్తామన్నారు. అనంతరం పంప్‌హౌస్ వద్ద ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో నాయకులు సూర్యమోహన్, మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివరెడ్డి, విండో చైర్మన్ వెంకట్‌రాంరెడ్డి, వీరన్న, హరీశ్ కుమార్, హర్షవర్ధన్, విజయ్ కుమార్‌రెడ్డి, రామకృష్ణ, కృష్ణయ్య, అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తాం

- ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

నీటిని విడుదలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే శ్రీహరి

మక్తల్, జూన్ 6 : నియోజకవర్గంలో ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తామని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. బీమా ఫేస్ వన్‌లో అంతర్భాగమైన చిన్న గోపులాపూర్ స్టేజ్ వన్ పంప్‌హౌస్ నుంచి శుక్రవారం నీటిపారుదల శాఖ అధికారులతో కలిసి ఎమ్మెల్యే వాకిటి నీటి పంపింగ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మక్తల్ నియోజకవర్గంలోని చిట్టెం నర్సిరెడ్డి బ్యాలెన్స్ సింగ్ రిజర్వాయర్, భూత్పూర్ రిజర్వాయర్లను, కృష్ణా నీటితో నింపి నియోజకవర్గంలో రైతాంగానికి సాగునీరు అందించి, పచ్చటి పంటలతో నియోజకవర్గం అంతా కలకలలాడాలన్నదే తమ లక్ష్యమన్నారు. అందులో భాగంగానే కృష్ణానదికి వరద వస్తున్న విషయాన్ని దృష్టిఉంచుకొని పంపింగ్‌ని ప్రారంభించమన్నారు. చిన్న గోపులాపూర్ స్టేజ్ వన్ పంప్ నుంచి 650 క్యూసెక్కుల నీటిని పంపింగ్ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. రిజర్వాయర్ కింద ఉన్న రైతాంగం సాగునీటి కోసం ఎలాంటి ఇబ్బందులు పడకుండా ఉండాలన్నదే లక్ష్యమని పేర్కొన్నారు. కార్యక్రమంలో నీటి పారుదల శాఖ ఈఈ ఉదయభాస్కర్, డీఈ వెంకటరమణ, ఏఈ నాగశివ, నాయకులు పాల్గొన్నారు.

ప్రతి సమస్యకు పరిష్కారం

- జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఇందిర

మహబూబ్‌నగర్ కలెక్టరేట్ : సదస్సులో మాట్లాడుతున్న జడ్జి ఇందిర

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, జూన్ 6 : ఎలాంటి సమస్య ఎదురైనా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రతి సమస్యకు పరిష్కారం ఉంటుందని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఇందిర అన్నారు. శుక్రవారం మహబూబ్‌నగర్ పట్టణం బీకేరెడ్డి కాలనీలోని మహబూబ్ నగర్ ఫస్ట్ నవరత్నాలు శిక్షణా కేంద్రంలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన న్యాయ అవగాహన సదస్సుకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఎప్పుడు కూడా తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దని మహిళలు, విద్యార్థినులకు సూచించారు. చైల్డ్ మ్యారేజెస్, గృహహింస చట్టాలపై అవగాహన కల్పించారు. అనంతరం శిక్షణా కేంద్రం ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమాల్లో శిక్షణా కేంద్రం పర్యవేక్షకులు మనోహర్, సెట్విన్ విజయ్‌కుమార్, రవికుమార్, చంద్రశేఖర్, రాజసింహుడు, నాగభూషణం పాల్గొన్నారు.

జిల్లా జైలులో వసతుల పరిశీలన

మహబూబ్‌నగర్, జూన్ 6 : మహబూబ్‌నగర్ జిల్లా జైల్‌లో ఉన్నా వసతులు, సౌకర్యాలపై జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఇందిర పరిశీలించారు. రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాపిరెడ్డి ఆదేశాలమేరకు శుక్రవారం జిల్లా కేంద్రంలోని వన్‌టౌన్‌లో గల జిల్లా జైలుకు ఆమె చేరుకొని జైలు పరిసరాలను, జైలులోని బ్యారక్‌ల వద్దకు వెళ్లి అక్కడ ఖైదీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఖైదీలకు పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. ఆమె వెంట జిల్లా జైలు సూపరింటెండెంట్ వెంకటేశం, జైలు అధికారులు, సిబ్బంది ఉన్నారు.

విస్తృతంగా వాహనాల తనిఖీలు

బాలానగర్, జూన్ 6 : 44వ జాతీయ రహదారిపై మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పోలీసు శిబిరం వద్ద పోలీసులు విస్తృతంగా వాహనాల తనిఖీలు చేస్తున్నారు. బక్రీద్ పండుగ నేపథ్యంలో ఆవులు, పశువులు తరలించకుండా పోలీస్‌స్టేషన్ సమీపంలో ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. శుక్రవారం పోలీసులు వాహనాలను తనిఖీ చేశారు. ఎస్సై లెనిన్ నేతృత్వంలో ఏఆర్, వీఆర్ పోలీసు బృందం పోలీసులు తనిఖీలు చేశారు.

దరఖాస్తుల వెల్లువ

బాలానగర్, జూన్ 6 : భూ సమస్యలను పరిష్కరించే దిశగా గ్రామాల్లో నిర్వహిస్తున్న భూభారతి సదస్సులకు రైతుల నుంచి 157 దరఖాస్తులు వచ్చాయి. శుక్రవారం మండలంలోని మోతీగణపూర్, నేరళ్లపల్లిల్లో రెవెన్యూ అధికారులు సదస్సును నిర్వహించారు. 157 దరఖాస్తులు స్వీకరించినట్లు డీటీ లిఖితారెడ్డి తెలిపారు.

IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE (PROH. & EXCISE COURT) AT MAHABUBNAGAR
O.S.No. 309 of 2024
Between:-
Smt. Bathke Thejashwini ...Plaintiff
And
To whom so ever it is concern...Defendant
NOTICE
The above suit was filed by the plaintiffs U/s. Order 7 Rule 1 of C.P.C. R/w. Sec.26 of C.P.C. against the defendant i.e., whom so ever it may concern, for declaration that she is the only surviving legal heir of deceased Smt. Chinthakayala Thapaswini, D/o. Late Suresh Kumar and the above case is stands posted on **25-06-2025** before the Hon'ble court. If any persons are having any sort of claim, they may submit their claims or objections before this Hon'ble court on the above said date at about **10.30 AM,** if no objections are received from anybody, the matter will be decided on the material available on record.
SCHEDULE OF PROPERTY
The Land bearing Sy.No.296/A/U, to an extent of Ac.00-31 gts., in Sy.No.298/U an extent of Ac.00-15 gts., total admeasuring Ac.01-06 gts., situated at Rachala village of Addakal mandal, Mahabubnagar District, abounded by:-
East : Land of others, **West :** Land of others, **North:** Land of others, **South:** Land of others.
Date: 05-6-2025
M.CHENNAYYA GOUD, Advocate, H.No.1-2-84/2, Subashnagar Mahabubnagar Cell No.9848895428

లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

నారాయణపేట, జూన్ 6 : ఈనెల 14వ తేదీన నిర్వహించే లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి విద్యానాయక్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని జిల్లా కోర్టులో పోలీసు అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. లోక్ అదాలత్‌లో రాజీమార్గం ద్వారా పెండింగ్‌లో ఉన్న కేసులను పరిష్కరించుకోవచ్చన్నారు. మొత్తం 6500 కేసులు పరిష్కారమయ్యేలా పోలీసులు కృషి చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో లైసెన్ ఆఫీసర్ కృష్ణయ్య ఉన్నారు.

భూసారాన్ని కాపాడుకోవాలి

భూత్పూర్, జూన్ 6 : రైతులు తమ పొలాల్లో భూసారాన్ని కాపాడెందుకు చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాస్త్రవేత్త భరత్‌భూషణ్ కోరారు. శుక్రవారం మండలంలోని కరివెన గ్రామంలో నిర్వహించిన వ్యవసాయ శాస్త్రవేత్తలు మన ముంగిట్లోకి అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు మాదురి, డాక్టర్ కల్యాణి, ఏవో ఉన్నారు.

జీరో పర్మిట్ సిస్టంను వినియోగించుకోవాలి

మాట్లాడుతున్న అదనపు కలెక్టర్

నారాయణపేట టౌన్, జూన్ 6 : ప్రభుత్వ ఇంజినీరింగ్ శాఖలు చేపట్టిన నిర్మాణాలకు బిల్డింగ్ స్టోన్, కంకరరాయి, మొర్రం కొనుగోలు చేయడం కోసం గనులు, భూగర్భశాఖ ప్రవేశపెట్టిన జీరో పర్మిట్ సిస్టంను వినియోగించుకోవాలని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ సూచించారు. శుక్రవారం పట్టణంలోని కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గనులు భూగర్భశాఖ జీరో పర్మిట్ సిస్టం ద్వారా ప్రభుత్వానికి చెల్లించే రెవెన్యూ లీకేజీని అరికట్టవచ్చని, అలాగే ప్రభుత్వ పనులు చేపట్టే కాంట్రాక్టర్లకు ఖనిజాల కొనుగోలు సులభతరమవుతుందన్నారు. జిల్లాలో వివిధ ఇంజినీరింగ్ శాఖల ద్వారా చేపట్టిన నిర్మాణాలకు ఇసుకను తెలంగాణ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ద్వారా కొనుగోలు చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో గనులు భూగర్భశాఖ సహాయ సంచాలకుడు సంజయ్‌కుమార్, డీఎస్పీ లింగయ్య, పీఆర్ ఈఈ హీర్యానాయక్, హౌసింగ్ పీడీ శంకర్ నాయక్ పాల్గొన్నారు.

పకడ్బందీగా నిర్వహించాలి..

జిల్లాలో వనమహోత్సవ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ సూచించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాకు ఇచ్చిన లక్ష్యాన్ని చేరుకునేందుకు సంబంధిత అధికారులు సమన్వయంతో కృషి చేయాలన్నారు. అవెన్యూ ప్లాటేషన్‌పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. సమావేశంలో జెడ్పీ సీఈవో శైలేశ్‌కుమార్, డీఆర్డీవో మొగులప్ప, ఎంపీడీవోలు, ఏపీవోలు పాల్గొన్నారు.

ఐటీఐలు పిలుస్తున్నాయి..

- 21వ తేదీ వరకు దరఖాస్తులకు అవకాశం

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, జూన్ 6 : పారిశ్రామిక శిక్షణ పూర్తి చేసిన వారిలో 75 శాతం మంది ఉపాధి పొందుతున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. పదో తరగతి పూర్తి చేసిన వారు ఐటీఐ కోర్సుల్లో చేరేందుకు అర్హులు. 2025-26, 27 విద్యా సంవత్సరానికి దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభించారు. ఇందులో విద్యార్థి అభిరుచికి తగిన కోర్సును ఎంచుకునే వెసులుబాటు కల్పించారు. పరిశ్రమలకు సంబంధించి ఉద్యోగ నియామకాల్లో ఐటీఐ చదివిన వారికే ప్రథమ ప్రాధాన్యం ఇస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలో 10 ఐటీఐ కళాశాలలు ఉండగా.. 18వందలకు పైగా సీట్లు అందుబాటులో ఉన్నాయి. బాలికలకు, బాలురకు వేర్వేరుగా ట్రేడ్‌లు నిర్వహిస్తున్నారు. మహబూబ్‌నగర్ మెట్టుగడ్డలోని ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో కంప్యూటర్ ఆపరేటర్, ప్రోగ్రామింగ్ అసిస్టెంట్ ట్రేడ్‌లో 48 సీట్లు అందుబాటులో ఉన్నాయి. ఎలక్ట్రీషియన్ 20, ఫిట్టర్ 40, మిషనిస్ట్ 20, మెకానిక్ డిజిల్ 24, టర్నర్ 20, వెల్డర్ 40, ఉడ్‌వర్క్ టెక్నీషియన్ 24 సీట్లు అందుబాటులో ఉన్నాయి.

ఆన్‌లైన్‌లో దరఖాస్తు : ప్రవేశాలకు సంబంధించి ఈనెల 21వ తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. ప్రభుత్వ ఐటీఐలో చేరే విద్యార్థులు ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదు. వెబ్‌సైట్ https://iti.telangana.gov.in లో వివరాలు నమోదు చేయాలి. కోర్సు ప్రాతిపాదికన వెబ్ ఆప్షన్లు పెట్టి అన్ని ధ్రువపత్రాలు, స్కాన్ చేసి అప్‌లోడ్ చేయాలి. మెరిట్, రూల్ ఆఫ్ రిజర్వేషన్, వెబ్ ఆప్షన్ల ప్రకారం సీట్ల కేటాయిస్తారు.

ఎలాంటి పరీక్షా అవసరం లేదు

పదో తరగతి విద్యార్థులకు ఇద